క్లుప్తంగా

నేడు కేతవరంలో వైద్య శిబిరం

చాపాడు : మండల పరిధిలోని కేతవరం గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డా.రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ నిర్వహించే వైద్య శిబిరంలో అన్ని రకాలైన వైద్య పరీక్షలు చేసి రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేస్తామని వైద్యాధికారి తెలియజేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చాపాడు : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు వరుణ్‌కుమార్‌రెడ్డి, బీఎల్ పార్వతి, ఎం.శృతి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేస్తారని బీజేపీ నాయకులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బద్వేలు అర్బన్ : గోపవరం ప్రాజెక్టు కాలనీలోని సెంచురీ పానెల్స్ కంపెనీ కోసం 132/33 కె.వి. బద్వేలు సబ్‌స్టేషన్ నుంచి నూతనంగా 132 కె.వి. లైన్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8–30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ డీఈఈ ఎం.కుళ్లాయప్ప ఒక ప్రకటనలో తెలిపారు. బద్వేలు మండలంలోని బయనపల్లె, అబ్బుసాహెబ్‌పేట, కొండాపురం, చింతలచెరువు, ఉప్పతివారిపల్లె గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

రైతులతో సమావేశం

బ్రహ్మంగారిమఠం: మండలంలోని రేకలకుంట పంచాయతీ వాంపల్లె చెరువు గ్రామంలో గురువారం సబల్ ప్రాజెక్టు ద్వారా బహుళ భాగస్వామ్య భూప్రాంత యాజమాన్య సంస్థ కమిటి ఏర్పాటుకు వ్యవసాయ శాఖ, ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెయిన్ ఫారెస్ట్ అలయన్స్ కన్సల్టెంట్ హేమలత మాట్లాడుతూ సబల్ ప్రాజెక్టు ద్వారా ఎంఎస్ఎల్‌బీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీనివలన రైతులకు భూసార సంరక్షణ, జీవవైవిధ్యం వంటి వాటిపై ఎంతగానో ఉపయోగం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బసిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, ఉద్యాన అధికారి శ్రీనివాసులు, ఉపాధి, అంగన్‌వాడీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

జ్యోతి క్షేత్రానికి కూలింగ్ ఫ్రిజ్ వితరణ


జ్యోతి క్షేత్రం అన్నదాన కేంద్రంలో కూలింగ్ ఫ్రిజ్‌ను ఏర్పాటు చేసిన భక్తులు

కాశినాయన : కాశినాయన జ్యోతి క్షేత్రంలో భక్తులకు చల్లటి నీరు అందించేందుకు గురువారం బ్రహ్మంగారిమఠం మండలం లింగాల దిన్నెపల్లెకు చెందిన లెక్కల సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు 60 లీటర్ల సామర్థ్యం కలిగిన కూలింగ్ ఫ్రిజ్‌ను వితరణగా ఇచ్చారని దేవస్థానం మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫ్రిజ్‌ను అన్నదాన కేంద్రంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వనజ, సుజిత్‌కుమార్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, భోగిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమతుల ఆహారం తీసుకోవాలి

దువ్వూరు : గర్భిణులు, బాలింతలు సమతుల పోషకాహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన దువ్వూరు అంగన్‌వాడీ కేంద్రం–3లో పోషక మాసోత్సవాల సందర్భంగా పౌష్టికాహారంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తినే ఆహారంపైనే వారి ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని, వారు తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్, సూక్ష్మ పోషకాలు ఉండే సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని, వారి పెరుగుదలకు ఎంతో తోడ్పడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ప్యారీ, మహిళా పోలీసులు శ్వేత, మౌనిక, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎన్‌సీసీ ఎంపికలు

వైవీయూ : కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఈనెల 22వ తేదీ ఎన్‌సీసీ ఎంపికలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా. ఆర్. నీలయ్య తెలిపారు. 30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో 2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎంపికలు కళాశాల ఆవరణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు కళాశాల ఎన్‌సీసీ విభాగంలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా గణనాథుని నిమజ్జనం

ప్రొద్దుటూరు కల్చరల్ : వినాయక చవితి పర్వదిన సందర్భంగా పట్టణంలోని పలుప్రాంతాల్లో కొలువుదీర్చిన గణనాథులను గురువారం గణపతి ఉత్సవ కమిటీ వారు నిమజ్జనానికి తరలించారు. కొన్ని ఉత్సవ కమిటీల వారు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బాణసంచా పేళ్లల్లు, డప్పువాయిద్యాల సందడి, చెక్కభజనల మధ్య ఏకదంతుడి గ్రామోత్సవాన్ని పురవీధుల్లో నిర్వహించారు. మరి కొన్ని వీధుల్లో 5, 7, 9 రోజుల పాటు పూజలు చేసి నిమజ్జనం చేయనున్నారు. సాయంత్రం భక్తిగీతాలాపనలు, భజనలు నిర్వహిస్తున్నారు.

ఆకట్టుకున్న నృత్యప్రదర్శన

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శివాలయంలో గణపతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో 47వ గణపతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నటరాజ కళాక్షేత్రం నాట్య గురువు మొహిద్దీన్‌ఖాన్ ఆధ్వర్యంలో భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాల విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో గణపతి మహోత్సవ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే స్థానిక గాయత్రి నగర్‌లో గణపతి ఉత్సవాల సందర్భంగా


గాయత్రి నగర్‌లో కళ్లు అర్పే గణపతి విగ్రహం

ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వినాయక విగ్రహం కళ్లు ఆర్పుతూ, చెవులను కదిలిస్తూ అందరిని విశేషంగా ఆకట్టుకుంటోంది. అలాగే స్థానిక దేవాంగపేటలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. మహిళలు ముగ్గులతో వీధినంత


సాంబయ్యగారి వీధిలో ఏకదంతుని ఊరేగింపు

సుందరంగా తీర్చిదిద్దారు. పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.

అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్

ప్రొద్దుటూరు : వినాయక చవితి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరో వార్డు పరిధిలోని డ్రైవర్ కొట్టాలులో సుబ్బరాయుడు యాదవ్ వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన


బద్వేలు అర్బన్‌కేరళ వాయిద్యాల నడుమ నిమజ్జనానికి ఊరేగింపుగా వెళుతున్న కొండారెడ్డివీధిలోని గణనాథుడు

అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు.

ఘనంగా నిమజ్జనం

బ్రహ్మంగారిమఠం : వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్రహాలను గురువారం నిమజ్జనంకు తరలించారు. లింగాలదిన్నెపల్లె, మల్లేపల్లె, చౌదరవారిపల్లె, సోమిరెడ్డిపల్లె, ముడుమాల, కేశాపురం, తదితర గ్రామాల్లోని వినాయకుల విగ్రహాలను నిమజ్జనంకు తరలించారు. బ్రహ్మంగారి గుడి దగ్గర ఏర్పాటు చేసిన గణపయ్య మండపం దగ్గర హైదరాబాద్ వారిచే పాట కచ్చేరీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

కోలాహలంగా వినాయక నిమజ్జనాలు

బద్వేలు అర్బన్ : వినాయక చవితిని పురస్కరించుకుని పట్టణంలో ఏర్పాటు చేసిన పలు విగ్రహాలను గురువారం కోలాహలంగా నిమజ్జనాలకు తరలించారు. ఆయా విగ్రహాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. బద్వేలు అర్బన్ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో పోలీసులు అన్ని విగ్రహాల ఊరేగింపుల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు.

రూ.1.05 లక్షలు పలికిన లడ్డు ధర

స్థానిక కొండారెడ్డివీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన లడ్డు వేలంపాటలో సునీల్‌కుమార్‌రెడ్డి, సుధీర్‌కుమార్‌రెడ్డిలు రూ.1.05 లక్షలకు లడ్డును సొంతం చేసుకున్నారు. అలాగే వెండి కుంకుమభరిణను రూ.45 వేలకు బత్తలపల్లి రమణమ్మ, హుండీని రూ.8 వేలకు కొండ్రెడ్డి భాస్కర్‌రెడ్డి, చెరుకుగడలు రూ.6500లకు మాలే రామచంద్రారెడ్డి సొంతం చేసుకున్నారు.


బి.మఠం మండలంలోని లింగాలదిన్నెపల్లెలో గణనాథుడి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు


నృత్యం చేస్తున్న భక్తులు


నృత్యం చేస్తున్న విద్యార్థినులు


ముగ్గును పరిశీలిస్తున్న పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గోపవరం : మండలంలోని బేతాయపల్లె గ్రామానికి చెందిన మచ్చా సుబ్బమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గురువారం రూ.2 లక్షలు చెక్కును వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోపవరం మల్లికార్జున రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ ఏడాది జూన్‌లో గాలి, వాన బీభత్సానికి శ్రీనివాసపురం గ్రామం వద్ద రేకుల షెడ్డు కిందపడి మచ్చా చిన్న సుబ్బయ్య మృతిచెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. తమకు ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోప


బాధితురాలికి సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి

వరం ఎంపీటీసీ సరస్వతమ్మ, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సిద్దు వెంకటసుబ్బారెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రొద్దుటూరు : మున్సిపల్ ఉద్యోగ, కార్మికులు సమస్యలను పరిష్కరించాలని గురువారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన నూతన పెన్షన్ విధానంలో శాస్త్రీయత లేదన్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీపీఎఫ్ ఖాతాలు తెరవాలని డిమాండ్ చేశారు. ఏ క్యాటగిరి కింద వేతనాలు చెల్లించాలో అధికారులకు, ప్రభుత్వానికి నిర్దిష్టమైన నివేదిక లేదన్నారు. దీంతో 11వ పీఆర్సీలో వారికి వేతనాల పెంపు జరగలేదన్నారు. ఇంజనీరింగ్ ఉద్యోగ, కార్మికులు, డ్రైవర్లు, స్కూల్ స్వీపర్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి కార్మికులు పెరుగు


మాట్లాడుతున్న పి.సుబ్బరాయుడు

తున్న ధరలకు తగినంత వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పట్టణ కార్యదర్శి మధు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ రవిప్రసాద్, కార్యనిర్వహణ కార్యదర్శి రూబెన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన

ప్రొద్దుటూరు : మండలంలోని కల్లూరు, కామనూరు గ్రామాల్లో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో గురువారం రైతులకు ఆయిల్ ఫాం సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారి జయభరత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రొద్దుటూరు, మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, కాశినాయన, పులివెందుల మండలాలను ఆయిల్ ఫాం సాగు చేసేందుకు ఎంపిక చేశారని తెలిపారు. సువేన్ ఆగ్రో ఇండస్ట్రీస్ అనే కంపెనీకి జిల్లాలో ఆయిల్ ఫాం సాగు చేయడం కోసం అనుమతి మంజూరు చేశారన్నారు. నీరు ఇంకి పోయే స్వభావం ఉన్న నేలలు, నీటి లభ్యత కలిగిన ప్రదేశాలు ఆయిల్ ఫాం సాగుకు అనుకూలమన్నారు. ఒక ఎకరాలో ఆయిల్ ఫాం సాగుకు 50–60 మొక్కలు అవసరమని, ఒక మొక్క రూ.193 అవుతుందని, వాటిని ఉచితంగా అందిస్తామన్నారు.


రైతులకు ఆయిల్ ఫాంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఎకరాకు అంతర పంటకు రూ.2,100, ఎరువులకు రూ.2,100 ఇస్తారని తెలిపారు. రైతులు ఎన్ని ఎకరాలు సాగు చేయడానికి ముందుకు వస్తే అన్ని ఎకరాలకు రాయితీ ఇస్తామన్నారు. కార్యక్రమంలో కల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లూరు నాగేంద్రారెడ్డి, సువేన్ కంపెనీ ప్రతినిధి కొండారెడ్డి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్ర’ను విజయవంతం చేయాలి

గోపవరం : అక్టోబర్ 2 నుంచి నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ తెలిపారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆడుదాం ఆంధ్రకు సంబంధించి ఆయా సచివాలయాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నారని, వారి వివరాలను సేకరించి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అలాగే బడి ఈడు పిల్లలకు సంబంధించి వంద శాతం సర్వే పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఇం


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నాగరాజ

టింటి సర్వేను వలంటీర్లు, ఏఎన్ఎంలు పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ నెల 30వ తేదీన సచివాలయం పరిధిలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఈఓపీఆర్డీ హసీనా పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జమ్మలమడుగు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల గురించి వివరించాలని వైఎస్సార్ జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్ కల్లూరి నాగేంద్రరెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లు, కో కన్వీనర్లు, గృహసారథులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఇంటింటికి తీసుకెళ్లే బాధ్యత గృహసారథులదన్నారు. సచివా


మాట్లాడుతున్న వైఎస్సార్ జిల్లా సచివాలయాల కోఆర్డినేటర్ కల్లూరి నాగేంద్రరెడ్డి

లయ కన్వీనర్లకు, గృహసారథులకు మన ప్రభుత్వం ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

తెలుగుజాతి భవిష్యత్తుకు మేలుకొలుపు గురజాడ

కాశినాయన : తెలుగుజాతి భవిష్యత్తుకు మేలుకొలుపు గురజాడ వెంకట అప్పారావు అని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, తెలుగు పండిట్ జ్యోతి మహేష్‌కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవీంద్రబాబు ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనిషి చేసిన రాతిలో దేవుడిని చూడగలిగినప్పుడు మనిషిలో మాత్రం ఆ దేవుడిని ఎందుకు చూడలేరని మానవాళిని సూటిగా ప్రశ్నించిన తాత్వికుడు గురజాడ అని కొనియాడారు. నూరేళ్లకు ఒక ఠాగూర్ పుడతాడు గాని వెయ్యేళ్లకు ఒక గురజాడ పుట్టడం కష్టం అన్న రాచమల్లు రామచంద్రారెడ్డి మాటలు అక్షర సత్యాలన్నారు. అనంతరం విద్యార్థులకు గురజాడ జయంతిపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, సురేష్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు పరిమళజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి వెలుగు జాడ గురజాడ

కలసపాడు : తెలుగుజాతి ప్రజల వెలుగు జాడ గురజాడ అని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు ఖాశింవల్లి పేర్కొన్నారు. స్థానిక ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుడు బాలరాజునాయక్ ఆధ్వర్యంలో మహాకవి


కాశినాయన:గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురజాడ దృష్టిలో దేశభక్తి అంటే మనుషులను ప్రేమించడం అని, ఆకలిని నిర్మూలించడం అని అన్నారు. దేశాన్ని పురోగమనం వైపు నడిపించడమే నిజమైన దేశభక్తి అన్నారు. సాంఘిక దురాచారాలపై అక్షరమెక్కుపెట్టిన ధీశాలి గురజాడ అని తెలిపారు. అనంతరం విద్యార్థులకు గురజాడ జయంతిపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గొప్ప సంఘ సంస్కర్త గురజాడ

ప్రొద్దుటూరు కల్చరల్ : మహాకవి గురజాడ అప్పారావు కేవలం కవి మాత్రమే కాదని ఆయన గొప్ప సంఘ సంస్కర్త అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి తెలిపారు. స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో గురువారం గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా


కలసపాడు:గురజాడ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


ప్రొద్దుటూరులో గురజాడ అప్పారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. గురజాడ రచనలు కేవలం తెలుగు నేలపైనే కాకుండా సమస్త భారతావనికి విస్తరించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, ఎస్ఎల్‌టీఏ రాష్ట్ర కోశాధికారి గంగాధర్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు కోటా ఓబుళరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకం

ఎర్రగుంట్ల : బాల్య వివాహాలు నిర్వహించకూడదని పురుషులకు 21 సంవత్సరాలు, స్త్రీలకు 18 సంవత్సరాలు నిండాలని మున్సిపల్ కమిషనర్ పగిడాల జగన్నాథ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కల్యాణ మండపాలు, మసీదులు, చర్చిలలో వివాహాలు నిర్వహించే వారు నియమాలు పాటించాలని సూచించారు. వధువరుల ఆధార్ కార్డు, వయస్సు నిర్ధారణ పత్రాలు రిజిస్టర్ చేసుకుని వివాహాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలు నిర్వహించే వారికి చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. మైనర్ వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే 1098 టోల్ ఫ్రి నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

ఫొటో, వీడియోగ్రఫీలలో ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కెనరాబ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఫోటో, వీడియోగ్రఫీ, సెల్‌ఫోన్ రిపేర్స్, సర్వీసింగ్‌లో 30 రోజులపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఎస్.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సీసీ టీవీ కెమెరా ఇన్‌స్టాలేషన్ సర్వీసింగ్‌లో కూడా 13 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. 18–45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత శిక్షణకు అర్హులన్నారు. వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల నిరుద్యోగ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్టోబరు 3వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభమవుతుందని, ఇతర వివరాలకు 94409 05478, 99856 06866 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

25న ధర్నా

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25న విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ బాదుల్లా పేర్కొన్నారు. గురువారం నగరంలోని మున్సిపల్ హైస్కూల్ (మెయిన్)లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

నూతన కమిటీ ఎన్నిక

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం కడప నగరంలోని హోచిమెన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ

బి.కోడూరు : మండలంలోని మేకవారిపల్లె రైతుభరోసా కేంద్రంలో గురువారం ఊటుకూరు కృషివిజ్ఞాన కేంద్రం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సౌజన్యంతో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ వి.శిల్పకళ మాట్లాడుతూ రైతులు వ్యవసాయానికి సంబంధించిన నూతన వంగడాలను, సాంకేతికలను తెలుసుకుని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త రకాలను సాగు చేయాలని సూచించారు. అనంతరం పశువైద్యాధికారి లక్ష్మీనరసయ్య పశువుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలో, వ్యాక్సిన్లు ఎప్పుడు వేయాలో తెలిపారు. ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.మానస మామిడి, నిమ్మ, చీనీ తోటల్లో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ విధానాలను వరించారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

‘మహిళల రిజర్వేషన్‌లో బీసీల కోటా ప్రకటించాలి’

ప్రొద్దుటూరు కల్చరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 33 శాతం మహిళల రిజర్వేషన్‌లో బీసీ కోటా ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మాదాసు మురళి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మైదుకూరు రోడ్డులోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో సంఘం నాయకులు నిరసన తెలిపారు. బీసీలకు మూడో వంతు కోటా లేని మహిళా బిల్లు అసంపూర్ణమే అని తెలిపారు. ఇప్పటికైనా బీసీ కోటా కేటాయించాలని లేకపోతే బీసీల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస ఆచారి, జిల్లా కార్యదర్శి వరికూటి సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

అట్లూరు : ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టవచ్చని సిద్దవటం రేంజ్ అధికారి కళావతి పేర్కొన్నారు. పెనుశిల నరసింహ అభయారణ్యం పరిధిలోని ముత్తుకూరు బీట్‌లో విస్తారంగా ఉన్న ఎర్రచందనం ప్రదేశాలైన దబ్బకోన, పందికోన, చింతకోన, మురుకులకోన, చెంచిరెడ్డిబావి తదితర ప్రదేశాలలో ఆమె సిబ్బందితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఎర్రచందనం అక్రమ రవాణా జాడలు కనిపించలేదన్నారు. అందరం ఇలాగే విధులు నిర్వహించినప్పుడే మన విధులకు న్యాయం చేసిన వారం


సిబ్బందికి సూచనలు ఇస్తున్న రేంజ్ అధికారి కళావతి

అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం రేంజ్ సెక్షన్ అధికారి సురేష్, బీట్ ఆఫీసర్లు సుబ్బరామిరెడ్డి, విశ్వనాథరెడ్డి, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

స్టాక్ బోర్డు, ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

కమలాపురం : మండలంలోని అన్ని ఎరువుల, పురుగు మందుల దుకాణాలలో స్టాక్ బోర్డు, ధరల పట్టికను తప్పని సరిగా ఏర్పాటు చేయాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం కమలాపురం పట్టణంతో పాటు మండలంలోని అన్ని ఎరువుల, పురుగుల మందుల దుకాణాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే ఎరువులు ఎంఆర్‌పీ ధర కంటే అధికంగా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అనుమతి పొందిన ఎరువులు, పురుగు మం


ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ నరసింహారెడ్డి

దులను మాత్రమే విక్రయించాలన్నారు. లేని పక్షంలో షాపులు సీజ్ చేస్తామన్నారు.